:: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 26.03.2021 ::

**01.** పల్లవి : దేవునికి దేవికిని తెప్పల కోనేటమ్మ ।
వేవేలు మొక్కులు లోకపావని నీకమ్మా ॥ ॥ దేవునికి ॥

**02.** చరణం : ధర్మార్థ కామమోక్షతతులు నీ సోబనాలు ।
అర్మిలి నాలుగు వేదాలదె నీ దరులు ।
నిర్మలపు నీ జలము నిండు సప్త సాగరాలు ।
కూర్మము నీ లోతు వో కోనేరమ్మా ॥ ॥ దేవునికి ॥

**03.** చరణం : తగిన గంగాది తీర్థములు నీ కడళ్ళు ।
జగతి దేవతలు నీ జల జంతులు ।
గగనపు పుణ్యలోకాలు నీ దరి మేడలు ।
మొగి నీ చుట్టు మాకులు మునులోయమ్మా ॥ ॥ దేవునికి ॥

**04.** చరణం : వైకుంఠ నగరము వాకిలే నీ యాకారము ।
చేకొను పుణ్యములే నీ జీవ భావము ।
యేకడను శ్రీ వేంకటేశుడే నీ వునికి ।
దీకొని నీ తీర్థ మాడితిమి కావవమ్మా ॥ ॥ దేవునికి ॥

\- - -